జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

మంగళవారం 31, మార్చి, 2026 11 పేజీలు




## కోరుట్ల గడి బురుజుల మైసమ్మ సాక్షిగా

# వీటి స్థలాల రక్షణకు ఉద్యమాలే శరణ్యం..!

- ఇచ్చిన విఎల్టీ పర్మిషన్లు వెంటనే రద్దు చేయాలని తీర్మానం, మున్సిపల్ ముందు ధర్నా
- కోరుట్ల అఖిలపక్ష ప్రజాసంఘాలు ఐక్యవేదిక డిమాండ్

కోరుట్ల,మార్చి 30 ప్రజాజ్యోతి : కోరుట్ల పట్టణంలో ఎంతో ప్రాధాన్యత కలిగిన గడి బురుజులు చారిత్రాత్మక కట్టడాలని వాటి స్థలాలను అమ్ముకోవాలని చూస్తున్న రియాల్టర్లు వారికి సహకరిస్తున్న రాజకీయ పార్టీలలోని కొందరి నాయకులకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయని కోరుట్ల అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు హెచ్చరించారు. సోమవారం కోరుట్ల ముదిరాజ్ సంఘ భవనంలో జరిగిన అఖిలపక్ష ప్రజాసంఘాల ఐక్యవేదిక సమావేశానికి ముందుగా గడి బురుజుల కాలం నుండి అక్కడే పూజలు అందుకుంటున్న మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన నాయకులు అనంతరం సమావేశం ప్రారంభించారు. 2వ పేజీలో...



2లో

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి..

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

ప్రజావాణికి 225 ఫిర్యాదులు

కరీంనగర్ బ్యూరో, మార్చి 30( ప్రజాజ్యోతి ) ప్రజావాణి అర్జీలపై విచారణ జరిపి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులపై నిర్లక్ష్యం వహించవద్దని పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.




## సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం డ్రైవర్ల ప్రధాన బాధ్యత

వాహనాలకు రేడియం స్టిక్కర్లు తప్పనిసరి

జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్

కోరుట్ల,మార్చి 30 ప్రజాజ్యోతి : రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ ఏ క్యాంపెయిన్ ఫర్ సేఫర్ రోడ్స్ కార్యక్రమంలో భాగంగా సోమవారం కోరుట్ల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో కోరుట్ల, మెట్‌పల్లి ప్రాంతాలకు చెందిన లారీ, ఐచర్ మరియు ఇతర భారీ వాహనాల డ్రైవర్లు, యజమానుల కోసం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ముఖ్య అతిథిగా హాజరై ట్రాఫిక్ నియమాలు, డిఫెన్సివ్ డ్రైవింగ్ ప్రాముఖ్యత, రహదారి భద్రతపై మార్గదర్శకాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో ఇతర ప్రమాదాల కంటే రోడ్డు ప్రమాదాల వల్లనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఈ ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం, ప్రజల్లో డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించడం అరైవ్ అలైవ్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.రోడ్డు ప్రమాదాలు ఎప్పుడు, ఎలా జరుగుతాయో ముందుగా ఊహించలేమని, కాబట్టి నివారణ చర్యలు అత్యంత కీలకమని స్పష్టం చేశారు. 2వ పేజీలో...

## జమ్మికుంటలో ఆర్‌పీల

# కమిషన్ దందా..

- మహిళా సంఘాలపై ఆర్థిక దోపిడీ ఆరోపణలు
- బ్యాంకు అధికారులతో చేతులు కలిపి టార్గెట్ లోన్స్

జమ్మికుంట, మార్చి30 ( ప్రజాజ్యోతి ) : నిరుపేద కుటుంబాలకు ఆర్థిక చేతను ఇస్తూ అండగా నిలిచేందుకు అందించే రుణాలను మహిళలకు సక్రమంగా అందించకుండా కొంతమంది ఆర్పీలు జమ్మికుంటలో చేతివాటం చూపిస్తూ కమిషన్లకు కక్కుతి పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.. కొన్ని కుటుంబాల్లో రికార్డితే గాని డొక్కాడ నటువంటి పరిస్థితుల్లో మహిళలు ఉండగా వారిని ఆసరాగా చేసుకొని ఆర్పీలు ఆర్థికంగా ఎదుగుతున్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడానికి రుణాలను అందిస్తే అందులో తమకు కమీషన్ ఇస్తేనే రుణాలు సకాలంలో ఇప్పిస్తామని ముల్లే నక్కపై తాటిపండు పడినట్లు ఆర్.పీల వ్యవహార శైలి ఉంటుంది.




వివరాలు 2లో..

## రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీల్లో బీర్ పూర్ విద్యార్థిని నిహారికకు ప్రథమ స్థానం



బీర్ పూర్, మార్చి 30 (ప్రజాజ్యోతి): రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 'తెలుగు ప్రాచీన, ఆధునిక కవుల' రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీలలో బీర్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కె. నిహారిక అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఘనంగా బహుమతి ప్రదానం ఆదివారం హన్మకొండలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ కవి, సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్, రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ అధ్యక్షుడు చక్రవర్తుల శ్రీనివాస్ చేతుల మీదుగా నిహారికకు బహుమతులను ప్రకటించారు. నిహారిక తరపున ఆమె గైడ్ టీచర్ శ్రీనివాస్ ఈ నగదు బహుమతిని, మెమెంటోను మరియు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. పాఠశాలలో అభినందనల జల్లు రాష్ట్ర స్థాయిలో విజేతగా నిలిచిన నిహారికను సోమవారం పాఠశాలలో ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా హెడ్ మాస్టర్ సి.హెచ్. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. నిహారిక సాధించిన ఈ విజయం పాఠశాలకు, గ్రామానికి గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు విజయలక్ష్మి, రంగ శ్రీనివాస్, నర్సింహా మూర్తి మరియు ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొని నిహారికకు శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థిని సాధించిన ఈ విజయం పట్ల తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కోరుట్ల గడి బురుజుల మైసమ్మ సాక్షిగా వీటి స్థలాల రక్షణకు ఉద్యమాలే శరణ్యం..!







ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పలువురు నాయకులు పట్టణ ప్రముఖులు మాట్లాడుతూ చాళక్యుల కాలం నాటి సంపదనే ఈ గడి బురుజులు అని, కోనేరు బురుజులు శిథిలావస్థకు చేరిన వాటిని మరియు స్థలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత కోరుట్ల ప్రజలపై వుందని ఆనాటి కాలంలో పర్యవేక్షకులుగా వున్న భూస్వాములు నేడు బురుజులకు సంబంధించిన గ్రామ కంఠ, ఆబాది స్థలాలకు పట్టాదారులమని అమ్మకాలు చేస్తున్న వారి మాటలు ప్రజలు, పాలకులు నమ్మవద్దని అన్నారు. ఇంతకాలంగా గడి బురుజుల స్థలాలపై పర్మిషన్లు లేకుండా నిషేధం విధించిన ప్రభుత్వం పురావస్తు శాఖ ఇప్పుడు కొందరు బడా నాయకుల అండతో రియాల్టర్లు ఈ తతంగం చేస్తున్నారని ఆరోపించారు. దసరా ఉత్సవాలకు కోరుట్ల ప్రజలు ఎంతో పవిత్రంగా గడి స్థలాలలో జరుపుకునే విజయదశమి పండుగ సందర్భంగా ప్రత్యేకంగా మహీశసూర వధ ఇవే స్థలాలో జరుగుతాయని ఇకనైనా సంబంధిత అధికారులు, నాయకులు కండ్లు తెరవాలని ఈస్థలాలలో కూరగాయల మార్కెట్, ఆహ్లాదకరమైన పార్క్ ను ఏర్పాటు చేయాలని, ఈ స్థలాలలో ఇచ్చిన విఎల్టీలను రద్దు చేయాలని సమావేశం తీర్మానించింది. అనంతరం కోరుట్ల మున్సిపల్ కార్యాలయం వద్ద నాయకులు ధర్నాకు దిగారు. లక్షలాది రూపాయల లంచాలతో గడి స్థలాలలో విఎల్టీ వేసిన అధికారులను సస్పెండ్ చేయాలని ,విఎల్టీలను వేంటనే రద్దు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు చెన్న విశ్వనాథం, డా. పేట భాస్కర్, ఎం డి ముజాహిద్, తుమ్మలపల్లి శ్రీనివాస్, చింత భూమేశ్వర్ ప్రముఖ న్యాయవాది బోయిని సత్యం, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర శేఖర్, బిజేపి పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ కస్తూరి లక్ష్మీనారాయణ, సిపిఐ నేత సుతారి రాములు, సిపిఎం పట్టణ అధ్యక్షుడు కుంచెం శంకర్, బిఆర్ఎస్ నాయకులు భూపేల్లి నాగేశ్వరరావు, కృష్ణంరాజు, ఎన్ఎచ్ఎఫ్ అధ్యక్షుడు షాహేద్ మహ్మద్ షేక్, టిడిపి నాయకులు పోతని సత్యం వివిధ సంఘాల నాయకులు ముజబీర్ రెహమాన్, ఉప్పుగండ్ల అశోక్, పిట్టల రాజం, బెక్కెం అశోక్, రాజు, మ్యాకల గణేష్ పాల్గొన్నారు.

# సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం డ్రైవర్ల ప్రధాన బాధ్యత





మొదటి పేజీ తరువాయి

చిన్న నిర్లక్ష్యాలే పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని, అలాంటి సంఘటనల వల్ల కుటుంబాలకు తీరని నష్టం కలుగుతుందని అన్నారు. ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతంగా వ్యవహరించి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. రాత్రి సమయంలో వాహనాలను రోడ్డు పక్కన నిలిపే సందర్భాల్లో రేడియం స్టిక్కర్లు తప్పనిసరిగా అమర్చుకోవాలని, తద్వారా ఇతర వాహనదారులకు వాహనాలు స్పష్టంగా కనిపించి ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. అధిక ప్రకాశం ఉన్న ఎల్ఈడి లైట్లు ఎదురుగా వచ్చే వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తాయని, వాటిని నియంత్రణలో వినియోగించాలని సూచించారు. అలాగే అధిక లోడ్‌తో లారీలు, ఐచర్ వాహనాలు నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ స్వయంగా లారీలు, వ్యాన్ వాహనాలకు రేడియం స్టిక్కర్లను అతికించి డ్రైవర్లకు భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, మెట్‌పల్లి డీఎస్పీ రాములు, కోరుట్ల సీఐ సురేష్ బాబు, ఎస్సై




చిరంజీవి, మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్, ఎంవిఐ శ్రీనివాస్ తదితరులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి డీఎస్పీ రాములు, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్, స్థానిక ప్రజాప్రతినిధులు, కోరుట్ల సీఐ సురేష్ బాబు, మెట్‌పల్లి సీఐ అనిల్ కుమార్, కొరుట్ల ఎస్సైలు చిరంజీవి, రామచంద్రం, మెట్‌పల్లి ఎస్సై కిరణ్, మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి, కథలాపూర్ ఎస్సై రవికిరణ్, అలాగే లారీ, వ్యాన్ అసోసియేషన్ సభ్యులు, డ్రైవర్లు, యజమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జమ్మికుంటలో ఆర్‌పీల కమిషన్ దందా..

మొదటి పేజీ తరువాయి

జమ్మికుంట పట్టణంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు మద్దతుగా ఉండాల్సిన ఆర్.పీలు వారినే ఆర్థికంగా దోపిడీ చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పలు వార్డుల్లో గ్రూపు రుణాల మంజూరు పేరుతో భారీగా కమీషన్లు వసూలు చేస్తున్నారని జమ్మికుంట పట్టణానికి చెందిన ఓ మహిళ సభ్యురాలు తమకు రుణాల పేరిట అన్యాయం జరుగుతుందని అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని విలేకరులు తమకు న్యాయం చేయాలంటూ ఒక లేఖను విడుదల చేసింది.. బాధితుల వివరాల ప్రకారం, ప్రతి లక్ష రూపాయల రుణంపై రూ. 1,000 చొప్పున కమీషన్ డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రూ. 5 లక్షల రుణానికి రూ. 5,000, రూ. 20 లక్షల రుణానికి రూ. 20,000 వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా, ముద్ర రుణాల కింద వచ్చే రూ. 50,000కు కూడా ఒక్కొక్కరి నుండి రూ. 1,500 వరకు తీసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు.



### కమిషన్ ఇస్తేనే రుణాలు మంజూరు :

స్వయం సహాయ సంఘాల సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వాలు రుణాలను మంజూరు చేస్తున్నప్పటికీ వాటిని అందించుటలో సమన్వయకర్తగా సహాయపడే ఆర్పీలు మాత్రం తమ స్వలాభం కోసం మహిళా న ం ఎ ా ల న ు ఉపయోగించుకుంటున్నారు వారి అవసరాలను ఆసరాగా చేసుకుని కమిషన్ ఎక్కువ ఇస్తేనే రుణాలు త్వరగా వస్తాయని బ్యాంకులో విడాకుమెంట్ చార్జిలు ఉంటుందని మభ్యపెడుతూ భయభ్రాంతులకు గురిచేస్తు వారి కమిషన్ మోత మోగిస్తున్నారు. డబ్బులు ఇవ్వకపోతే గ్రూపుల నుంచి పేర్లు తొలగిస్తామని, భవిష్యత్తులో రుణాలు రాకుండా చేస్తామని బెదిరిస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. "మేము కూలీ పనులు చేసి కష్టపడి డబ్బులు కడుతున్నాం. కానీ కమీషన్ల పేరుతో ఇంత భారీగా వసూలు చేయడం అన్యాయం" అని ఓ బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది.

### కమిషన్స్ టార్గెట్ గా లోన్స్ తీరకుండానే లోన్స్ :

స్వయం సహాయక సంఘాలకు తీసుకున్న రుణాలు పూర్తి నెలలు కట్టకుండానే మళ్లీ కొత్త రుణం తీసుకోవాలని మీ దగ్గర డబ్బులు లేకున్నా అందులో నుండే డబ్బులు కట్ చేసుకుని ఇస్తామని వారే ఉచిత సలహాలను అందిస్తూ అవసరం లేకున్నా కూడా వారిపై రుణాలని రుద్దుతూ వడ్డీల భారం మోపుతున్నారు.. వీరికి అండదండగా ఉన్నత అధికారులతో పాటు బ్యాంకు వారు కూడా చేతులు కలుపుతూ కమిషన్లకు చేతి వాటం చూపుతున్నారు. అంతేకాక బ్యాంకు వారికి ఆర్పీలు సహాయపడితే బ్యాంకు వారికి ఉన్న లోన్ల టార్గెట్ ను తీర్చడానికి ఆర్పీలు మహిళా సంఘాలను సభ్యులను తప్పుదోవ పట్టిస్తూ బ్యాంకులకు సహకరిస్తూ దొంగలు దొంగలు కలిసి ఊళ్ళు పంచుకున్న విధంగా మహిళా సంఘ సభ్యులను నిలువు దోపిడీ చేస్తున్నారు. ఇదంతా ఉన్నత అధికారులకు తెలిసినప్పటికీ మహిళా సంఘాల రుణాలు రొటేషన్ పెరిగినట్లైతే తమకు కూడా పేరు వస్తుందని చూసి చూడనట్టుగా ఉన్నతాధికారులు వ్యవహరిస్తున్నారని మహిళ సంఘాల సభ్యులు మండిపడుతున్నారు... వెంటనే ఉన్నతాధికారులు స్పందించి, ఈ కమీషన్ దందాపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మహిళలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఈ అంశాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని కోరుతున్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి..



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కి వస్తారని, ఫిర్యాదులపై ఆయా శాఖల అధికారులు సానుకూలంగా స్పందించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అర్జీలను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో 225 ఫిర్యాదులు వినతులు వచ్చాయి. సంబంధిత అధికారులు పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వృద్ధుల వద్దకే స్వయంగా జిల్లా కలెక్టర్ వెళ్లి వినతి పత్రాలను స్వీకరించారు. యోగక్షేమాలను అడిగి తెలుసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. సమస్యలను ఆలకించి తక్షణం పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, ఆర్డీవో కే మహేశ్వర్ డి ఆర్ డి ఓ శ్రీధర్ గృహ నిర్మాణశాఖ పిడి శ్రీనివాసు పలు అధికారులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకాల ఆలస్యం పై జీఎం కార్యాలయ ముట్టడి

- నెలకు రెండు సార్లు మెడికల్ బోర్డు నిర్వహించాలని వినతి పత్రం అందజేసిన టీబీజీకేఎస్ నాయకులు

**రామగిరి, మార్చి 30 (ప్రజాజ్యోతి) :**
కారుణ్య నియామకాల ఆలస్యం పై టీబీజీకేఎస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి పిలుపుమేరకు ఆర్జీ-3 జీఎం కార్యాలయాన్ని ముట్టడించిన కార్మికులు తమ సమస్యలను ఘాటుగా వినిపించారు. ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా యాజమాన్య ప్రతినిధికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ ప్రతినెలలో కనీసం రెండు మెడికల్ బోర్డులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. దేశ అభివృద్ధికి తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి పనిచేస్తున్న బొగ్గు గని కార్మికులు అనారోగ్యంతో విధులు నిర్వర్తించలేకపోతూ, జీతాలు లేక అప్పులపాలై కుటుంబ పోషణలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలుష్యం, ప్రమాదాలతో నిండిన గనుల్లో పనిచేసే కార్మికులకు గతంలో ఉన్న వారసత్వ ఉద్యోగాలను రద్దు చేయడం ద్వారా పూర్వ ప్రభుత్వాలు అన్యాయం చేశాయని, తరువాత కారుణ్య నియామకాల రూపంలో పునరుద్ధరించినా ప్రస్తుతం వాటి అమలులో నిర్లక్ష్యం జరుగుతోందని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మెడికల్ బోర్డులు పెంచి కారుణ్య నియామకాలు వేగవంతం చేస్తామని ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం, సంఘాలు నిలబెట్టుకోలేదని ఆరోపించారు. గత సంవత్సరం నుంచి మెడికల్ బోర్డులు నిర్వహించకుండా కార్మికుల జీవితాలతో ఆటలాడుతున్నారని మండిపడ్డారు. కారుణ్య నియామకాలలో



అవినీతి ఆరోపణలపై విచారణ పేరుతో ప్రక్రియను నిలిపివేయడం సరైంది కాదని, తప్పు చేసిన వారిని శిక్షిస్తూ అర్హులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే మెడికల్ బోర్డులు నిర్వహించి అన్‌ఫిట్ అయిన కార్మికుల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, జూలై, నవంబర్‌లో అన్‌ఫిట్ కాకపోయిన అనారోగ్య కార్మికులకు మళ్లీ అవకాశం కల్పించాలని, విజిలెన్స్ సమస్యలను పరిష్కరించాలని, ఏడాది నుంచి ఎదురుచూస్తున్న వేలాది కార్మికులకు న్యాయం చేయాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలువురు కేంద్ర కమిటీ నాయకులు, ఫిట్ సెక్రటరీలు, కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జచొప్పదండి మున్సిపల్ బడ్జెట్ ప్రత్యేక సమావేశం

**చొప్పదండి, మార్చి 30 (ప్రజాజ్యోతి):**
చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో సోమవారం కమిషనర్ టీ.మనోహర్ ఆధ్వర్యంలో చైర్ పర్సన్ సరిత వడ్లూరి అధ్యక్షతన బడ్జెట్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. 2025-2026 సవరణ బడ్జెట్, 2026-2027అంచనా బడ్జెట్ పై సమావేశంలో చర్చించి ఆమోదం తెలిపారు. 2026-2027 సాధారణ అంచనా బడ్జెట్ ఆదాయం రు.465.71 లక్షలు, సాధారణ అంచనా బడ్జెట్ వ్యయం రు.464.59 లక్షలు గా అంచనా రూపొందించారు. ప్రభుత్వ గ్రాంట్ల రూపంలో వచ్చేవి రు.2,705.00 లక్షలు, డిపాజిట్ల రూపంలో వచ్చేవి రు. 20.00 లక్షలుగా పేర్కొన్నారు. 2026- 2027 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ మొత్తం రు. 3190.71 లక్షలు గా రూపొందించారు. అనంతరం కౌన్సిల్ సాధారణ సమావేశం ఏర్పాటు చేసి వివిధ అంశాలు చర్చించారు. సమావేశంలో వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస, కౌన్సిలర్లు కొట్టే సునీత, కనుమల్ల రాజశేఖర్, వడ్లూరి అనూష, ఒలుగొత్తుల సురేష్, కొత్త సుమలత, రాజన్నల రాజు, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి, జిట్ట మంగ, మేనేజర్ ప్రశాంత్ కుమార్, ఏ ఈ నరేష్, సీనియర్ అకౌంటెంట్ నరేందర్, జూనియర్ సహాయకులు శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా మహావీర్ జయంతి సందర్భంగా మంగళవారం ఎలాంటి మాంసం విక్రయాలు చేపట్టవద్దని కమిషనర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిబంధన ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



# నేడు మంథని పిఏసీఎస్ సర్వసభ్య సమావేశం



**మంథని, మార్చి 30 (ప్రజాజ్యోతి):**
మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి., సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం 11 గంటలకు నిర్వహించ తలపెట్టినట్లు సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ తెలిపారు. సంఘ కార్యాలయంలో జరిగే ఈ సమావేశానికి సంఘ అఫిషియల్ పర్సన్ ఇంచార్జి కె.అనిల్ కుమార్ అధ్యక్షత వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సర్వసభ్య సమావేశంలో సంఘ జమఖర్చులు, సోలార్ పవర్ ప్లాంట్, ఇతర అంశాలపై చర్చించి తీర్మాణించనున్నట్లు తెలిపారు. కావున ఈ సమావేశానికి సంఘ సభ్యులు, రైతులు, మండలంలోని ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు హాజరై విజయవంతం చేయాలని కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ కోరారు.

# వేంపాడులో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**మంథని, మార్చి 30 (ప్రజాజ్యోతి):**
మంథని మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని వేంపాడు గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ సోమవారం ప్రారంభించారు. ఉపాధి హామీ పథకం కింద ఐదు లక్షల రూపాయలు సిమెంటు రోడ్డు నిర్మాణానికి మంజూరు కాగా పనులను సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తమ గ్రామ పంచాయతీ అభివృద్ధి కొరకు నిధులు కేటాయించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తోట శ్రావణ్, ఐలి శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి మధుకర్, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు



# పోతుగల్ గ్రామంలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం



**ముస్తాబాద్, మార్చి 30 ( ప్రజా జ్యోతి ):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో సిఎంఆర్ఎఫ్ (జవీ=ఖీ) చెక్కుల పంపిణీ కార్యక్రమం సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ-శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు మొత్తం రూ.1,53,500 విలువైన చెక్కులను అందజేశారు.లబ్ధిదారుల వివరాలు ఇలా ఉన్నాయి: చేపూరి సందీప్‌కు రూ.51,000, తౌటి ఎల్లయ్యకు రూ.24,000, నాంపల్లి కల్పనకు రూ.24,000, దేశెట్టి వెంకట రాములు కు రూ.22,000, జంగా లక్ష్మీనారాయణ (వార్డు సభ్యుడు)కు రూ.32,500 చొప్పున ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ-శ్రీనివాస్‌తో పాటు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అన్నమేని రాజు, కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ పెద్దిగారి శ్రీనివాస్, ముస్తాబాద్ మాజీ సర్పంచ్ ఓరగంటి తిరుపతి, ఎన్ఆర్ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్, మెరుగు కిరణ్, మామిండ్ల ఆంజనేయులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కేసుగాని చంద్రమౌళి, ఆది శేఖర్, రాయమల్లు, హరిబాబు తదితరులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అవసరమైన సమయంలో ప్రభుత్వ సహాయం అందించడం ద్వారా ప్రజలకు ఎంతో ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జమ్మికుంట కమిటీ నియామకం



**జమ్మికుంట,మార్చి30 ( ప్రజాజ్యోతి ) :**
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎక్కడి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించి జమ్మికుంట పట్టణ కమిటీని నియమించారు. పట్టణ అధ్యక్షుడిగా మద్దూరి శంకరయ్య, ఉపాధ్యక్షుడిగా రాం రాజబాబు, ప్రధాన కార్యదర్శిగా పాతకాల ఓదెలు, కార్యదర్శిగా ఇల్లందుల శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నూతన కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు, ఇళ్ల స్థలాలు, రూ.25 వేల పెన్షన్, గుర్తింపు కార్డులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. గతంలో ఉద్యమకారులు తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## గంభీరావుపేట లోఆదిత్య హాస్పిటల్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం

**గంభీరావుపేట మార్చి 30 (ప్రజా జ్యోతి):** గంభీరావుపేట మండల కేంద్రంలో ఆదిత్య హాస్పిటల్ ను సోమవారం రోజున మాజీ ఎమ్మెల్యే టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం మరియు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ నరస గౌడ్, ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి తో కలిసి ఆదిత్య హాస్పిటల్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కటకం మృత్యుంజయ మాట్లాడుతూ, హాస్పిటల్ ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని గంభీరావుపేటలో ఇంత పెద్ద ఎంబిబిఎస్ డాక్టర్ తో కలిసి హాస్పిటల్ ఏర్పాటుచేసిన హాస్పిటల్ యాజమాన్యం ఎల్ల గోపి, కోటగిరి రాజేష్ లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు హమీద్, వార్డు సభ్యులు అక్కపల్లి లతా, బండి శ్రీమతి, రెడ్డి మల్ల



రాజనర్స, చిలుక ప్రశాంత్, వరలక్ష్మి, సుశాంతిక, దేవసాని కృష్ణ, గ్యార దేవరాజు, ఏగదండి స్వామి, తోపాటు ఇన్చార్జి సర్పంచ్ అక్కపల్లి బాలయ్య, నిశాంత్, బంగ్లా రాజు గౌడ్, గోపగారి లక్ష్మీనారాయణ గౌడ్, గౌరీ శంకర్, టేకుమల్ల ప్రవీణ్, లక్కం నాంపల్లి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## 38 ఏళ్ల సేవలకు ఘన సన్మానం

**రామగిరి, మార్చి 30 (ప్రజాజ్యోతి) :** అంతర్గాం ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్ గా పనిచేస్తున్నా మామిడాల కరుణాకర్ 38 సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేసి, తన సేవలను పూర్తి చేసి ఈ నెల 31న పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా ఎంపీడీవో జీ.తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ కే. నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య, స్థానిక ఎస్ఐ బోయ వెంకటస్వామి, జిల్లా ఎంపీడీఓల సంఘం అధ్యక్షులు దివ్యదర్శన్ రావు, యంపీఓల సంఘం అధ్యక్షులు అనిల్ రెడ్డి తదితరులు పాల్గొని శాలువాలు, జ్ఞాపికలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కరుణాకర్ అందించిన విశిష్ట సేవలను కొనియాడుతూ ఆయన విశ్రాంత జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం తరపున జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్య, ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం, ఉపాధ్యక్షులు బండి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి పెండెం సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ కుడిక్యాల హరీష్ తదితరులు ప్రత్యేకంగా సత్కరించి మార్కండేయ స్వామి ఫోటోను జ్ఞాపికగా అందజేసి, చేనేత కండువా కప్పి



గోదావరి-కరుణాకర్ దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ధర్మ టీచర్స్ యూనిటీ క్యాలెండర్ ఆవిష్కరణ



**వేములవాడ,మార్చ్,30:ప్రజాజ్యోతి** ధర్మ టీచర్స్ యూనిటీ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికా రి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి కృషి చేయాలని పిలుపు నిచ్చా రు. అందరికీ నాణ్యమైన విద్యను అందించడానికి, ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి చేయాలని పేర్కొన్నారు. ధర్మ టీచర్ యూనిటీ జిల్లా కన్వీనర్ సంపతి రమేష్ మాట్లాడుతూ విద్యను ప్రజాస్వామ్యీకరించాలనే నినాదంతో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా రెండు సంవత్సరాల క్రితం ధర్మ టీచర్స్ యూనిటీ ఆవిర్భవించిందని దీనిని ఉపాధ్యాయ లోకం ఆదరించాలని కోరారు. జిల్లా కో కన్వీనర్ గొట్టిముక్కుల శేఖర్ మాట్లాడుతూ ఈ సంఘం విద్యాభివృద్ధికి కృషి చేయడమే కాకుండా పాఠశాలల్లోని సమస్యలను, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ టీచర్స్ యూనిటీ గౌరవ సలహాదారు మారంపల్లి రాజయ్య, కో కన్వీనర్ మల్యాల రామస్వామి మరియు అశోక్ పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభం

**గంభీరావుపేట మార్చి 30 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల గంభీరావుపేటలో కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో కంప్యూటర్ విద్యార్థులకు మరియు నాన్



కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు సర్టిఫికెట్ కోర్సును సోమవారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి తప్పకుండా ఎమ్మెస్ వర్డ్, ఎమ్మెస్ ఎక్సెల్, పవర్ పాయింట్ పి పి టి, వంటి వాటిని పూర్తిగా నేర్చుకోవాలని సూచించారు. ఏ రంగంలో రాణించాలన్న కంప్యూటర్ పరిజ్ఞానం తప్పకుండా ఉండాలని అన్నారు.కంప్యూటర్ అధ్యాపకులు కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, ప్రస్తుతం డిజిటల్ టెక్నాలజీ రంగంలో కంప్యూటర్ యొక్క ఆవశ్యకత చాలా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎం ప్రభాకర్,డాక్టర్ వై ఆంజనేయులు డాక్టర్ జె శ్రవణ్ కుమార్, పాక ధర్మపురి, వి వాణి, డాక్టర్ ఆది విష్ణు,డాక్టర్ కేవీ బిక్షమయ్య, మనోహర్, శ్రీనివాస్, సుచరణ్, రవీందర్, శంకర్, దీపిక, భార్గవి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ముందస్తు అరెస్ట్

**గంభీరావుపేట మార్చి 30 (ప్రజా జ్యోతి):** మాజీ సర్పంచుల కు రావలసిన పెండింగ్ బిల్లుల విషయంలో సోమవారం రోజున అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా గంభీరావుపేట మండలం నుంచి కొల్లమద్ది మాజీ సర్పంచ్ ఏనుగు కేశవరావు వెళ్తున్నారన్న ముందస్తు సమాచారంతో పోలీసులు మాజీ సర్పంచ్ ఏనుగు కేశవరావు ఇంటికి వెళ్లి ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు.



## కాట్నపెల్లిలో పౌరహక్కుల దినోత్సవం



**చొప్పదండి, మార్చి 30 (ప్రజాజ్యోతి):** చొప్పదండి మండలం కాట్నేపల్లి గ్రామంలో సోమవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. సర్పంచ్ గన్ను శ్రీనివాస్ రెడ్డి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, జిపిఓ వీరేందర్, పంచాయతీ కార్యదర్శి స్వరూప, ఏపీఎం సంపత్, మాజీ ఎంపీటీసీలు గాజంగి రాములు, తార లక్ష్మణ్, వార్డు సభ్యులు,అంబేద్కర్ సంఘం నాయకులు, మాజీ సర్పంచులు,ఉప సర్పంచులు ,పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్వంత పనులకు మున్సిపల్ సిబ్బందిని వినియోగిస్తున్న కమిషనర్‌పై ప్రజావాణిలో ఫిర్యాదు

**చొప్పదండి, మార్చి 30 ( ప్రజాజ్యోతి):** చొప్పదండి మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ సిబ్బందిని స్వంత పనులకు వినియోగిస్తున్నారని ఆరోపిస్తూ బిజెపి నేత తాడూరి శివకృష్ణ ప్రజావాణిలో జిల్లా జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సోమవారం సమర్పించిన వినతిపత్రంలో మున్సిపల్ పరిధిలో ప్రజా పనులకు వినియోగించాల్సిన సిబ్బందిని వ్యక్తిగత అవసరాలకు ఉపయోగించడం వల్ల పట్టణంలో పారిశుద్ధ్య పనులు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు.



మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు,ఇతర సిబ్బందిని కమిషనర్ వ్యక్తిగత పనుల కోసం తరచుగా పంపుతున్నారని, దాంతో చెత్త సేకరణ, డ్రైనేజీ శుభ్రపరిచే పనులు సక్రమంగా జరగడం లేదని తెలిపారు. సిబ్బంది కొరత కారణంగా పట్టణంలోని పలు కాలనీల్లో చెత్త పేరుకుపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మున్సిపల్ వాహనాలు, ట్రాక్టర్, ఆటోలను కూడా ప్రజా పనుల కంటే ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారని ఆరోపించారు. దీనివల్ల పారిశుద్ధ్య నిర్వహణలో తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని, ప్రజారోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతోందని తెలిపారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి మున్సిపల్ కమిషనర్‌పై తగు చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ సిబ్బందిని ప్రజా సేవలకు మాత్రమే వినియోగించేలా ఆదేశాలు ఇవ్వాలని శివకృష్ణ జిల్లా జాయింట్ కలెక్టర్ అశ్విని తనాజీ ని కోరారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తీరు అభ్యంతరకరం

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్



**చొప్పదండి, మార్చి 30 ( ప్రజాజ్యోతి):** శాసనసభ వేదికగా సీనియర్ దళిత నాయకుడు, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పట్ల హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రవర్తించిన తీరు అభ్యంతరకరమని చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దళితుల పట్ల కౌశిక్ రెడ్డి ప్రదర్శిస్తున్న వివక్ష రాజకీయాలు మంచి పద్ధతి కాదని మహేష్ పేర్కొన్నారు.కడియం శ్రీహరి సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎన్నో కీలక పదవులు చేపట్టిన వ్యక్తి అని, అలాంటి వ్యక్తి పట్ల అసెంబ్లీ సాక్షిగా కౌశిక్ రెడ్డి ప్రవర్తించిన తీరు అసభ్యకరంగా ఉందన్నారు. దళితులపై దుర్భాషలాడడం ఆయనకు ఇదేమీ కొత్త కాదని,గతం లోనూ అనేకసార్లు ఇలాగే అహంకారపూరితంగా వ్యవహరించారని విమర్శించారు. కడియం శ్రీహరి పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని , కౌశిక్ రెడ్డి తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని మహేష్ డిమాండ్ చేశారు. క్షమాపణ చెప్పని పక్షంలో కౌశిక్ రెడ్డి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# గొల్లపల్లిలో సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.



**ఎల్లారెడ్డిపేట మార్చి 30 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి లో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను గ్రామ శాఖ అధ్యక్షుడు అందే సురేష్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. పిట్ల రాజవ్వ 2400,కొండ ప్రమీల 5,500 , మారేపు మానస 18 వేల రూపాయలు ,90000 అందే నరసవ్వకు, చెక్కును అందజేశారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండ రమేష్ , గాంతుల సత్తయ్య ,పింజర్ల నారాయణ యాదవ్, కొండ ఆంజనేయులు గౌడ్, అందే బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల భద్రతకు ముందడుగు

## -- తెర్లుమద్ది గ్రామంలో అలారం లాక్ ఏర్పాటు

**ముస్తాబాద్, మార్చ్ 30 (ప్రజా జ్యోతి):** తెర్లుమద్ది గ్రామంలో దేవాలయాల భద్రతకు ముఖ్యమైన ముందడుగు పడింది. గ్రామ సర్పంచ్ సహకారంతో ఆలయాలలో జరుగుతున్న ఆస్తి నేరాలను నివారించేందుకు ఆలయానికి ఆధునిక అలారం లాక్‌ను ఏర్పాటు చేశారు.ఈ భద్రతా చర్యల వల్ల దేవాలయాలలో చోరీలు, దొంగతనాలు తగ్గే అవకాశముందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. కార్యక్రమాన్ని సందర్శించిన ఎస్సై సిహెచ్ గణేష్ మాట్లాడుతూ, ఈ విధమైన అలారం లాక్ వ్యవస్థలు గ్రామాల్లోని దేవాలయాల భద్రతకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని చూసిన ఇతర గ్రామాల ప్రజలు కూడా తమ గ్రామాల దేవాలయాలలో ఇలాంటి భద్రతా పరికరాలను ఏర్పాటు చేయాలని ఆసక్తి చూపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.



# అటెండర్‌గా ప్రారంభించి ఎంపీఓగా పదవి విరమణ

**కృషితో ఎదిగిన సేవా గాథకు ముగింపు**

**గ్రామం నుంచి పరిపాలనలో ఉన్నత స్థాయికి చేరిన వ్యక్తి**

**పదవి విరమణ సందర్భంగా జీవిత ప్రయాణం - సేవా గాథ**

**చిగురుమామిడిలో నేడు ఇంచార్జ్ ఎంపీఓ ఖాజా మోయినుద్దీన్ పదవీ విరమణ**

**చిగురుమామిడి/మార్చి 30(ప్రజా జ్యోతి)** చిగురుమామిడి మండల ఇన్‌చార్జి ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్న మహ్మద్ ఖాజామోయినుద్దీన్ నేడు పదవీ విరమణ చేయనున్నారు. వృత్తినే దైవంగా భావించి క్రమశిక్షణ, నిబద్ధతతో సేవలందించిన ఆయన ఉద్యోగ జీవితం ఆదర్శప్రాయంగా నిలిచింది.1965 మార్చి 6న మహమ్మద్ ఉస్మాన్,వలియా బీ

దంపతులకు ఏకైక కుమారుడు ఖాజామోయినుద్దీన్ ,ఖాజా మైనోద్దీన్ స్వగ్రామం నమిలికొండపల్లి. యాస్వాడలో ప్రాథమిక విద్యను పూర్తి చేసి, కరీంనగర్‌లోని దన్ గడ్ వాడిలో పదో తరగతి పూర్తి చేశారు. అనంతరం ఎస్ఆర్ఆర్ కళాశాలలో డిగ్రీ విద్యను అభ్యసించారు. విద్యతో పాటు కృషి, క్రమశిక్షణ వంటి విలువలను అలవర్చుకున్నారు. 1985 మార్చి 27న కరీంనగర్ రాంనగర్ ప్రాథమిక పాఠశాలలో అటెండర్‌గా ఉద్యోగ జీవితం ప్రారంభించిన ఆయన, తన ప్రతిభతో అంచెలంచెలుగా ఎదిగారు. 1990 అక్టోబర్ 31న టైపిస్టుగా, 2002 ఆగస్టు 20న మంథని ముత్తారంలో సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతులు పొందారు. 2014 జనవరి 28న సూపరింటెండెంట్‌గా హౌసింగ్ కార్పొరేషన్‌లో బాధ్యతలు చేపట్టి, 2016 డిసెంబర్ 1న చిగురుమామిడిలో సూపరింటెండెంట్‌గా సేవలందించారు. తన ఉద్యోగ జీవితంలో మూడు సార్లు ఇన్‌చార్జి ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహించిన ఆయన, మండల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. సహచరులకు మార్గదర్శకుడిగా, ప్రజలకు సేవకుడిగా నిలిచారు. సమస్యల పరిష్కారంలో చాకచక్యంతో పాటు అందుబాటులో ఉండటం ఆయన ప్రత్యేకతగా నిలిచింది.



పదవీ విరమణ సందర్భంగా సహచరులు, ప్రజాప్రతినిధులు ఆయన సేవలను కొనియాడుతున్నారు. కష్టపడితే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చనే సందేశాన్ని ఆయన జీవితం అందిస్తోందని పేర్కొంటున్నారు. మహమ్మద్ ఖాజా మోయినుద్దీన్ సతీమణి నూర్జహాన్, ఈ దంపతులకు ఒక కుమారుడు

కుమారుడు సాజిద్ అక్తర్,

ఇద్దరు కూతుర్లు సాయెఖా అంజుం,సుమేరా తంసీన్ ఉన్నారు.ఈ సందర్భంగా ఆయనకు పలువురు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాబోయే కాలంలో ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.

# టిటిఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి ఆకారి రాజేశంకు ఘన సత్కారం



**ధర్మారం,మార్చి 30(ప్రజా జ్యోతి న్యూస్):** నంది మేడారం జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా 2026-27 సంవత్సరాలకు ఎన్నికైన టిటిఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి ఆకారి రాజేశంను సోమవారం పెద్దపల్లి లోని టిటిఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.న్యాయవాదుల సేవలో ఆయన మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిటిఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు తానిపర్తి తిరుపతి రావు, ఉపాధ్యక్షులు కాసర్ల మధుసూదన్ రెడ్డి,జాయింట్ సెక్రటరీ ముంజాల హరికృష్ణ గౌడ్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు



రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు కోనరావుపేట మండలం ధర్మారం ఎస్సీ బాయ్స్ హాస్టల్ లోని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై కె ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రయాణాల్లో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కారులో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని కోరారు. మైనర్ లు డ్రైవింగ్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు సూచించారు.

# భార్య భర్తల బంధంబాగుండాలంటే స్నేహితులుగా కలిసి మెలిసి ఉండండి



**వేములవాడ, మార్చ్,30:(ప్రజాజ్యోతి.** వైవాహిక జీవితంలో బంధం గట్టిగా ఉండాలంటే ఎలాంటి దాపరికాలు ఉండకూడదు అన్యోన్యత ప్రేమ అనురాగం కలవిడతనం అర్థం చేసుకోవడం జీవిత భాగస్వామిని కలుపుకునే విధంగా ఇరువురు సామరస్య పూర్వకంగా మంచి స్నేహితుల వలె కలుసుకోవడం వల్ల కుటుం బం అభివృద్ధి చెందుతుంది చీటికి మాటికి తప్పులు వెతకడం వల్ల జీవిత భాగస్వామికి మనసు విరక్తి కలుగుతుంది మనసుల మధ్య బంధాలు తెగిపోవడానికి పెద్ద గొడవలు అక్కరలేదు తప్పులున్నచో ఇరువురు కలిసి మనిషి విప్పి మాట్లాడుకోక పోవడం గతంలో జరిగిన తప్పులను పదేపదే చూపడం జీవిత భాగస్వామిని నిర్లక్ష్యం చేయడం వల్ల సంసారం చెల్లా చెదరవుతుంది సంసారం బాగుండాలంటే భార్యాభర్తల అనుబంధం బాగుండాలంటే ఒకరికొకరు గౌరవించుకోవడం వల్ల బంధం బలపడుతుంది నేటి కుటుంబ తగాదాలు భార్యాభర్తల గొడవలు చాలా అవగాహన లేక మేము ఎక్కువ అనే ధోరణి వల్ల ఇగోల వల్ల బంధాలు నిర్వీర్యం అవుతున్నాయి గంటలు గంటల కొద్దీ కోర్టుల ముందు నిలబడే బదులు ఒక సారి కూర్చొని మాట్లాడుకోవడం వల్ల సమస్యలు సమసి పోతా యి

# అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన

**వేములవాడ,మార్చ్,30:ప్రజాజ్యోతి.**
వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని న్యూ కార్బన్ కాలనీ వార్డ్ 14 లో అంగన్వాడి కేంద్రం- 1 లో పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం కౌన్సిలర్ తూమ్ మధు తో చేయడమైనది.

ఈ సందర్భంగా కౌన్సిలర్ తూమ్ మధు మాట్లాడుతూ " అంగన్వాడీల లక్ష్యం తల్లి బిడ్డల ఆరోగ్య సంక్షేమమేనని, అంగన్వాడి కార్యకర్తలు ఆరు సంవత్సరాల లోపు పిల్లలు, గర్భిణీలు మరియు పాలిచ్చే తల్లులకు పోషకాహారం, ప్రాథమిక విద్య ఆరోగ్య సేవలు ( టీకాలు, ఆరోగ్య పరీక్షలు) అందించడం ద్వారా మాతా శిశు సంక్షేమంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, మీరు గృహ సందర్శనలు, పెరుగుదల పర్యవేక్షణ, మరియు పోషకాహార లోపం తగ్గించడం వంటి బాధ్యతలను నిర్వహిస్తారని, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు మరియు ఆరు ఏళ్ల లోపు పిల్లలకు పౌష్టికాహారం (సప్లిమెంటరీ న్యూట్రిషన్ ) అందించడం, 3 - 6 ఏళ్ల పిల్లలకు పాటలతో కూడిన ప్రాథమిక విద్యను బోధిస్తున్నారని, టీకాలు వేయించడం, బరువు, ఎత్తు కొలవడం ద్వారా పిల్లల ఎదుగుదలను పర్యవేక్షిస్తున్నారని, అంగన్వాడి కార్యకర్తలు ఇంటింటికి తిరిగి గర్భిణీలు,చిన్న పిల్లల ఆరోగ్య స్థితిని పరిశీలిస్తారని, పోషకాహారం పరిశుభ్రత మరియు ఆరోగ్య అలవాట్లపై మహిళలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారని, తీవ్రమైన పోషకాహార లోపం ఉన్న పిల్లలకు లేదా అనారోగ్యంతో ఉన్న తల్లులకు ఆసుపత్రులకు రిఫర్ చేస్తారని, అంగన్వాడి కార్యకర్తల సేవలు గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో శిశు మరణాల రేటును



తగ్గించడానికి మరియు తల్లుల ఆరోగ్య సంరక్షణకు ఎంతో దోహద పడతారని, కావున స్థానికంగా అంగన్వాడి కార్యకర్తల సేవలను సద్వినియోగం చేసుకోవాలని" పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు లిక్కిడి మంజుల, వార్డు ఇంచార్జ్ పర్శరాం,ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి కొరతను తీర్చిన మహాత్మానగర్ గ్రామ పంచాయతీ

**తిమ్మాపూర్ మార్చి 30 ( ప్రజాజ్యోతి )**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామపంచాయతీలోనీ నాలుగవ వార్డులో నీటి సమస్య ఉన్నందున ప్రజలు వార్డు మెంబర్ ఎడ్ల అర్చన అంజిరెడ్డి దృష్టికి తీసుకురగానే వెంటనే స్పందించి నా వార్డుమెంబర్ స్థానిక సర్పంచ్ పొన్నాల సంపత్ ఉప సర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి అలాగే పాలక వర్గానికి తెలియజేయగా స్పందించిన సర్పంచ్ మాట్లాడుతూ మిషన్ భగీరథ పైప్ లైన్ లో ఏర్పడిన సమస్య వలన పరిష్కారం కోసం అన్ని రకాల ప్రయత్నాలు చెపియ్యడం జరిగింది. సమస్యకు ఇంకా పరిష్కారం దొరకలేదు ఇంకా ఒక్కటి రెండు రోజులు పట్టే అవకాశం ఉంది కనుక ప్రజలు వేసవిలో సమస్యలు ఎదుర్కోకుండా వెంటనే గీతా షాపు వద్ద ఉన్నటువంటి బోరు రిపేర్ చేసి గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గ్రామపంచాయతీ పాలకవర్గం బోర్ రిపేర్ చేయించారు. ఈ సందర్భంగా నాలుగవ వార్డు సభ్యులు ఎడ్ల అర్చన అంజిరెడ్డి మాట్లాడుతూ సర్పంచ్ పొన్నాల సంపత్ ఉప సర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి అలాగే పాలక వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో మహాత్మనగర్ శ్రీరామ పురుషులపొదుపు సంఘం



అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, గ్రామ ప్రజలు కర్ర కిషన్, కొంపెల్లి వేణు,గ్రామ పంచాయతీ సిబ్బంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లిమక్త లో నూతన పాఠశాల భవనం మంజూరు చేయాలి

**పజావాణిలో కలెక్టర్ కు వినతిపత్రం**

**సర్పంచ్ జిన్న అనుష అనిల్ కుమార్...**

**కొనరావుపేట, మార్చి. 30(ప్రజాజ్యోతి)**
కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో నూతన పాఠశాల భవనం మంజూరు చేయాలని సర్పంచ్ జిన్నా అనూష అనిల్ కుమార్, పాలకవర్గంతో కలిసి సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ గరిమ అగర్వాల్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాల భవనం శిథిలవస్థలో ఉందని వర్షాకాలంలో విద్యార్థులకు ఇబ్బందిగా ఉందని ఫోటో ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్కు వివరించారు. నూతన పాఠశాల భవనం మంజూరు చేయాలని తెలుపగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారుల ను పాఠశాల ను పరిశీలించి నూతన భవనానికి ఎస్టిమేషన్ వేయాలని సూచించారు. ఇందులో ఉప సర్పంచ్ వాసంపెల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు మోకనపల్లి బాలరాజు జాగిరి కిరణ్ గౌడు, చిద్రవేణి నరేష్, జిన్నా అర్జున్, రేగుల పరుశరాములు,లు ఉన్నారు



## డి సి సి అధ్యక్షుల చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**. ఎల్లారెడ్డిపేట మార్చి 30( ప్రజా జ్యోతి )**
ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు .అనంతరం అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను కార్యకర్తలు ప్రతి ఇంటి ఇంటికి తీసుకు వెళ్లాలని పథకాలను మనం చేపట్టే పనులను పథకాలను లబ్ధి పొందే కార్యక్రమాలనుపై అవగాహనతో ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా మహిళలకు, వృద్ధులకు ,తెలియజేయాలని కార్యకర్తలకు కోరారు .ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వంగా గిరిధర్ రెడ్డి , చీటినేని బాబ, ఎస్.కె సాహెబ్ , నంది కిషన్ వంగా శ్రీకాంత్ రెడ్డి , దాగం నారాయణ ,గంటా వెంకటేష్ ,గుర్రం రాములు ,పందిర్ల శ్రీనివాస్, తో మీరిర్కల్ చందు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కూలి కార్మికుడు మృతి

**కరీంనగర్ క్రైం,మార్చి 30,ప్రజాజ్యోతి:**



రోడ్డు ప్రమాదంలో కూలి పని చేసుకొని జీవనం సాగిస్తున్న వ్యక్తి మృతి చెందిన విషాద ఘటన కరీంనగర్ రూరల్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దుర్శేడ్ గ్రామానికి చెందిన మేడ హనుమాన్లు (63) స్థానికంగా ఉన్న వెంకటేశ్వర వైన్ షాపులో పని చేసి ఆదివారం రాత్రి సైకిల్పై తన ఇంటికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.ఎదురుగా రాంగ్ రూట్లో వచ్చిన మోటార్ సైకిల్పై ఇద్దరు వ్యక్తులు అతివేగంగా,అజాగ్రత్తగా వాహనం నడిపి హనుమాన్లను ఢీకొట్టారు.ఈ ప్రమాదంలో ఆయన తలకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ ద్వారా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అయితే చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు.మృతుని కుమారుడు మేడ మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి శవపరీక్ష అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.ప్రమాదానికి కారణమైన వ్యక్తి గడిచిరోల్లి జిల్లాకు చెందిన విలాస్ భీమయ్యగా గుర్తించారు.సంఘటన అనంతరం అతను బైక్ను అక్కడే వదిలేసి పరారయ్యాడు.నిందితుడిని త్వరలోనే పట్టుకుని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ రూరల్ సీఐ ఎ. నిరంజన్ రెడ్డి తెలిపారు

## మండలంలో ఎల్పీజీ గ్యాస్ కొరతపై వినియోగదారుల ఆవేదన

**ముస్తాబాద్, మార్చ్ 30 ( ప్రజా జ్యోతి ):**



మండలంలో ఎల్పీజీ గ్యాస్ కొరత లేదని అధికారులు చెబుతున్నప్పటికీ, వాస్తవ పరిస్థితి మాత్రం భిన్నంగా కనిపిస్తోంది. రోజువారీగా సిలిండర్లు సరఫరా చేస్తున్నామని చెబుతున్నా, గ్యాస్ ఏజెన్సీల ఎదుట ప్రజలు గంటల తరబడి క్యూల్లో నిలబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది.ఆన్లైన్లో గ్యాస్ బుక్ చేసిన వినియోగదారులు రసీదులు చేతిలో పట్టుకుని ఏజెన్సీ కార్యాలయాలకు వెళ్లినా, సిలిండర్లు అందక నిరాశతో వెనుదిరుగుతున్నారు. "డీఎస్సీ నంబర్ చెబుతాం" అంటూ కంప్యూటర్ ఆపరేటర్లు రోజులు గడిపేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.ఇదే సమయంలో హోటళ్లు, రెస్టారెంట్లలో మాత్రం ఎలాంటి గ్యాస్ కొరత కనిపించకపోవడం గమనార్హం. సాధారణ వినియోగదారులకు సిలిండర్లు అందకపోతే, వాణిజ్య వినియోగదారులకు ఎలా సులభంగా అందుతున్నాయన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి."రెండు మూడు రోజులుగా ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నాం. మా సమస్యను ఎవరూ పట్టించుకోవడం లేదు. సామాన్యుల పరిస్థితి దయనీయంగా మారింది" అని పెంజర్ల సతీష్ అనే యువకుడు వాపోయాడు.

ఈ విషయాన్ని పత్రిక ప్రతినిధి దృష్టికి తీసుకెళ్లగా, గ్యాస్ ఏజెన్సీ యజమాని స్పందిస్తూ రసీదు మరియు బుకింగ్ వివరాలు తీసుకుని రావాలని సూచించారు. అయితే ఇప్పటికే పలు రోజులుగా తిరుగుతున్న వినియోగదారులకు ఇది సరైన పరిష్కారం కాదని సతీష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, గ్యాస్ సరఫరా వ్యవస్థలో పారదర్శకత తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

## అవగాహనతోనే రోడ్డు ప్రమాదాలకు చెక్

**కరీంనగర్ సీపీ గౌస్ ఆలం**

**కరీంనగర్ క్రైం,మార్చి 30,ప్రజాజ్యోతి:**
ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని కరీంనగర్ సీపీ గౌస్ ఆలం అన్నారు.సోమవారం అరైవ్-అలైవ్' మూడవ దశలో భాగంగా నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.గత ఏడాది 200 మంది ప్రమాదాల్లో మృతి చెందడం ఆందోళనకరమని,అతివేగం,హెల్మెట్ లేకపోవడం, మద్యం సేవించి డ్రైవింగ్ ప్రధాన కారణాలని పేర్కొన్నారు.బ్లాక్ స్పాట్ల వద్ద ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని,డ్రైవర్లు డిఫెన్సివ్ డ్రైవింగ్ అలవాటు చేసుకోవాలని సూచించారు.అనంతరం ఉత్తమ డ్రైవర్లను సత్కరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి,ఇన్స్పెక్టర్లు సంజీవ్, కుమారస్వామి,కిరణ్ కుమార్,మెడికవర్ ఆసుపత్రి డాక్టర్ లోకేష్,రాపిడో అసోసియేట్ మేనేజర్ దుర్గా రావు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## నవోదయ విద్యాలయంలో వార్షికోత్సవ వేడుకలు



**చొప్పదండి, మార్చి 30 (ప్రజాజ్యోతి):**
చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయంలో సోమవారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సై నరేష్ రెడ్డి మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు గోల్డ్ మెడల్ లు, అవార్డులు, ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రిన్సిపల్ బ్రహ్మానంద రెడ్డి, పి టి సి సభ్యులు విమల, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం



**చిగురుమామిడి మార్చి 30(ప్రజా జ్యోతి)**
చిగురుమామిడి మండలంలో లోని ఓగులాపూర్ గ్రామం లో జనసేన పార్టీ కార్యాలయాన్ని ఆదివారం హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ తగరపు శ్రీనివాస్, మరియు మండల అధ్యక్షులు గుండా సాయి చందు, మండల ఇంచార్జ్ చిట్యాల సూరజ్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తగరపు శ్రీనివాస్ మాట్లాడుతూ... హుస్నాబాద్ నియోజక వర్గంలో మొదట జనసేన పార్టి కార్యాలయం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది అనీ అన్నారు. అనంతరం నూతన కమిటీని జనసేన పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా ఎంద్ర శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా తాటి పెల్లి కుమార్, కార్యదర్శిగా శంకర్ చిన్న శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బద్దం మధుసూదన్ రెడ్డి, ప్రచార కార్యదర్శి శంకరి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా జనగాం భరత్, మీడియా కన్వీనర్ గా ఓదెల మహేష్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జన సేన పార్టీ కార్యవర్గ సభ్యులు, బండి సంపత్, లోకేష్, సతీష్, కోటి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కొరపల్లి శివాలయం కమిటీ పారదర్శకంగా ఏర్పాటు చేయాలి

**జమ్మికుంట, మార్చి30 ( ప్రజాజ్యోతి ) :**



జమ్మికుంట మండలం కోరపల్లి లోని పురాతన శివాలయ నిర్వహణపై మరోసారి వివాదం చెలరేగింది. ఆలయాన్ని పూర్తిగా ఎండోమెంట్స్ శాఖ ఆధీనంలో కొనసాగిస్తూ, గ్రామ ప్రజల సమక్షంలో పారదర్శకంగా కొత్త కమిటీ ఏర్పాటు చేయాలని సామాజిక కార్యకర్త పింగిళి రాకేష్ రాష్ట్ర దేవాదాయ కమిషనర్కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు..

ఆయన మాట్లాడుతూ.. గత నాలుగు సంవత్సరాలుగా ఆలయం ధూప దీప నైవేద్యం కింద దేవాదాయ శాఖ నుండి నిధులు వస్తుండగా పూజలు నిర్వహిస్తూ ప్రజల సహకారం తో బ్రహ్మోత్సవాలు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం గ్రామ సర్పంచ్ కందికట్ల మధు ఆధ్వర్యంలో ఈ నెల 27న గ్రామ ప్రజలకు సమాచారం ఇవ్వకుండా, నిబంధనలకు విరుద్ధంగా ఆలయ కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆరోపించారు. కమిటీలో ప్రజాప్రతినిధులు కీలక స్థానాల్లో ఉండటం వల్ల రాజకీయ జోక్యం పెరిగే ప్రమాదం ఉందన్నారు. ఇటీవల శ్రీరామనవమి సందర్భంగా దేవాదాయ శాఖ అర్చకులను పక్కనపెట్టి కార్యక్రమాలు నిర్వహించడం, ఆలయ ఆదాయం-ఖర్చుల్లో పారదర్శకత లేకపోవడం వంటి అంశాలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత కమిటీని రద్దు చేసి, నిబంధనలకు అనుగుణంగా కొత్త కమిటీ ఏర్పాటు చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.

## దుమాల ఏకలవ్య రెసిడెన్షియల్ స్కూల్ ఆకస్మికతనికి చేసిన కలెక్టర్







**- గరీమా అగర్వాల్**

**ఎల్లారెడ్డిపేట మార్చ్ 30 (ప్రజా జ్యోతి)**
ల్లారెడ్డిపేట మండలం లోని దుమాల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో సోమవారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు ఖచ్చితమైన మెనో పాటింప చేయాలని నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు .అనంతరం ఉపాధ్యాయుల రిజిస్టర్, స్టోర్ రూములోకి వెళ్లి ఆహార సామాగ్రి ,కోడిగుడ్లు ,కూరగాయలు విద్యార్థులకు తయారుచేసిన ఆహార పదార్థాలను క్షుణ్ణంగా పరిశీలించి మెనూ ప్రకారం చికెన్, మటన్ ,కోడిగుడ్లు ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనాన్ని మెనూ అందించాలని కలెక్టర్ వారికి ఆదేశించారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టాలని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## అధికారికంగా మంథని ప్రముఖుల జయంతి, వర్ధంతి

**- కౌన్సిల్ లో చర్చించి నిర్ణయం తీసుకుంటాం**

**- మంథని మున్సిపల్ ఛైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్**

**- రావికంటి రామయ్య గుప్తకు ఘన నివాళి**

**మంథని, మార్చి 30 (ప్రజాజ్యోతి):**
వివిధ రంగాల్లో ప్రతిభ చూపి మంథనికి గర్వకారణమైన ప్రముఖుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను మున్సిపల్ కార్పొరేషన్ తరఫున అధికారికంగా నిర్వహించే విషయంలో కౌన్సిల్ లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంథని మున్సిపల్

ఛైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ తెలిపారు. ప్రజాకవి, మంత్రకూట వేమన రావికంటి రామయ్య గుప్తా 17వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఆయన విగ్రహానికి పూలమాల వేసి మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ నివాళులు అర్పించారు. మంథని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులను చక్కగా చూసుకోవాల్సిన బాధ్యత సంతానంపై ఉంటుందన్నారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే వారి వేతనంలో 15% కోత విధించేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం చట్టం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. దివంగత ప్రజానేత దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని వారి తనయుడు, మంత్రి శ్రీధర్ బాబు ఏటా ఘనంగా చేస్తూ వారి స్ఫూర్తిని చాటుతున్నారని కొనియాడారు. అదే బాటలో రావికంటి రామయ్య గుప్త తనయులు వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ఏటా

నిర్వహించడం ప్రశంసనీయమన్నారు.

రావికంటి రామయ్య గుప్త ఉపాధ్యాయునిగా కవిగా, సమాజానికి చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. మంథని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఎల్లంకి వంశీధర్ మాట్లాడుతూ మంథనిలో కొలువుదీరిన వైశ్య ప్రముఖులు రావికంటి రామయ్య గుప్తా, గుండా నాగరాజుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ఏటా తమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించాలని తీర్మానించినట్లు తెలిపారు. కాంగ్రెస్



నాయకుడు శశి భూషణ్ కాచె, బీజేపీ నాయకుడు బోగోజు శ్రీనివాస్, విశ్రాంత ఉపాధ్యాయుడు పవిత్రం భూమయ్య,

మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండెల మారుతి, రావికంటి రామయ్య గుప్త తనయుడు సీనియర్ జర్నలిస్ట్ రావికంటి

శ్రీనివాస్ లు మాట్లాడారు. కొమురవెల్లి సమ్మయ్య, ఇల్లెందుల కిషోర్, రావికంటి సదానందం, సతీష్, రేపాల రమేష్, కొంతం రమేష్, రాచర్ల నాగరాజు, దొంతుల రాజేందర్, గుండా హరీష్, శైలజ, చంద్రకాంత్, ఇల్లెందుల సత్యనారాయణ, రాజమౌళి గౌడ్ లు పాల్గొని రావికంటి రామయ్య గుప్తకు ఘనంగా నివాళులు అర్పించారు.

## కడియం శ్రీహరి పై వ్యాఖ్యలకు నిరసనగా కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**జమ్మికుంట, మార్చి30 ( ప్రజాజ్యోతి ):**
మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై అనుచిత వ్యాఖ్యలు చేసినట్టు ఆరోపిస్తూ, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలోని పాత అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన ఈ నిరసన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అంబాల రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దళిత అగ్రనేత కడియం శ్రీహరి ప్రజాసేవలో ఎన్నో పదవులు నిర్వహించి, అట్టడుగు వర్గాల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి అని పేర్కొన్నారు. అలాంటి నాయకుడిపై అసభ్యకర వ్యాఖ్యలు చేయడం తగదని, వెంటనే కౌశిక్ రెడ్డి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, ఆయనపై చర్యలు తీసుకుని శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని స్పీకర్‌ను కోరారు. ఈ ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రులు చొరవ తీసుకోవాలని కాంగ్రెస్



నాయకులు విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో హుజురాబాద్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం మైనార్టీ సెల్ ఛైర్మన్ ఎండి సలీం పాషా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెంచల శ్రీనివాస్, సిలివేరి రాజమౌళి, గొట్టే ప్రభు దాస్, ఆకినపల్లి మహేందర్ తదితరులు పాల్గొన్నారు..

# ‘అరైవ్ అలైవ్’తో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన

**- ట్రాఫిక్ నియమాల పాటింపుతో ప్రమాదాల నివారణ**

**- మైనర్ల డ్రైవింగ్‌పై కఠిన చర్యల హెచ్చరిక**

**- రామగిరి ఎస్సై తాడవేని శ్రీనివాస్**

**రామగిరి, మార్చి 30 (ప్రజాజ్యోతి) :** రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రభుత్వం చేపట్టిన ‘అరైవ్ అలైవ్’ కార్యక్రమంలో భాగంగా రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో సోమవారం రామగిరి ఎస్సై శ్రీనివాస్ విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తహసిల్దార్ సుమన్, ఆర్ ఐ మహేష్, గ్రామ సర్పంచ్ రెండ్ల శారదలతో పాటు గ్రామ ప్రజలు, యువత, వాహనదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో అనేక కుటుంబాలు తమ ఆప్తులను కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజల్లో బాధ్యతాయుత వైన డ్రైవింగ్ అలవాటును పెంపొందించేందుకు ‘అరైవ్ అలైవ్’ కార్యక్ర మాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. వాహన దారులు తప్పనిస రిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిం చాలని, ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపకూడదని హెచ్చరించారు. హెల్మెట్ ధరించకపోవడం, ట్రిపుల్ రైడింగ్, సీట్‌బెల్ట్ వినియోగం లేకపోవడం, అతివేగం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వంటి కారణాల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం ప్రమాదాలకు ప్రధాన కారణమవుతుందని, అలాంటి అలవాట్లను పూర్తిగా మానుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిందేనని, కార్లలో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ ఉపయోగించాల్సిందేనని స్పష్టం చేశారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం చట్ట విరుద్ధమని, ఒకవేళ వారు వాహనం నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆటోలు, ఇతర పబ్లిక్ వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించి ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలని కోరారు.



# కులం పేరుతో దూషించడం. చట్టరీత్య నేరం.

**రెవిన్యూ ఇన్స్పెక్టర్. వజాత్ హాలీ**

**కాల్వ శ్రీరాంపూర్ మార్చి 31 (ప్రజా జ్యోతి)**

చిన్న కులము పెద్ద కులము అంటూ తేడాగా చూస్తూ దూషిస్తే చట్టరీత్య కఠినంగా శిక్షించవలసి వస్తుందని మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వజా త్తు . హాలి. అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. పెద్దంపేట గ్రామంలో. గ్రామ పాలన అధికారి. ఎండి. అన్వర్.ఆధ్వర్యంలో. సోమవారం రోజున. అంటరానితనం. నిర్మూలన. కార్యక్రమాన్ని. నిర్వహించారు. దళిత వాడలను సందర్శించి .వారి బాగోగులు .అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోల్ దాసరి. స్వామి .డాక్టర్. భాగ్యలక్ష్మి .సెక్రటరీ కిరణ్. తదితరులు పాల్గొన్నారు.



# మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించిన మున్సిపల్ చైర్మన్

**జమ్మికుంట, మార్చి30 ( ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ మండలం శాలపల్లి-ఇంద్రనగర్ గ్రామంలో ఇటీవల మృతిచెందిన మ్యాదర ప్రభాకర్ కుటుంబాన్ని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ హాజరై పరామర్శి ంచారు.ఆదివారం మ్యాదర ప్రభాకర్

దశదినకర్మ కార్యక్రమం కాగా మున్సిపల్ చైర్మన్ హాజరై మృతుని చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ కోడిగుటి ప్రవీణ్‌తో కలిసి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనో ధైర్యాన్ని కల్పించారు ..ఈ కార్యక్రమంలో బిట్ల తిరుపతి, చక్రపాణి తదితరులు పాల్గొని మృతునికి నివాళులు అర్పించారు.



# పెండింగ్ ప్రాపర్టీ ట్యాక్స్ వసూలు చేయాలి

**కరీంనగర్ బ్యూరో , మార్చి 30 ప్రజాజ్యోతి**

నగరంలోని రెవెన్యూ క్లబ్, టీఎన్‌బీవో, ఎక్సైజ్ కాంప్లెక్స్‌లకు సంబంధించిన పెండింగ్ ప్రాపర్టీ ట్యాక్స్‌ను తక్షణమే వసూలు చేయాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ డిమాండ్ చేశారు.

సోమవారం ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. రెవెన్యూ క్లబ్ కాంప్లెక్స్‌పై సుమారు రూ.1 కోటి, టీఎన్‌బీవో కాంప్లెక్స్‌పై రూ.90 లక్షలు, ఎక్సైజ్ కాంప్లెక్స్‌పై లక్షల్లో పెండింగ్ ట్యాక్స్ బకాయిలు ఉన్నాయని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా బండారి శేఖర్ మాట్లాడుతూ, ఆయా కాంప్లెక్స్‌ల నిర్వాహకులు ప్రతి నెల లక్షల్లో కిరాయిలు వసూలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వానికి చెల్లించాల్సిన ప్రాపర్టీ ట్యాక్స్‌ను నిర్లక్ష్యంగా ఎగ్గొడుతున్నారని ఆరోపించారు. రెవెన్యూ క్లబ్ కాంప్లెక్స్‌లో ఉన్న షాపులు, గార్డెన్, రిక్రియేషన్ క్లబ్ ద్వారా వచ్చే ఆదాయాన్ని పారదర్శకంగా వినియోగించడం లేదని, మున్సిపల్ కార్పొరేషన్‌కు చెల్లించాల్సిన పన్నులు దాదాపు మూడు దశాబ్దాలుగా బకాయిగా ఉన్నాయని తెలిపారు.




ఎక్సైజ్, రెవెన్యూ కాంప్లెక్స్‌లలోని షాపులను అద్దెకు ఇచ్చి నెలకు రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు వసూలు చేస్తున్నప్పటికీ పన్నులు చెల్లించడంలో నిర్లక్ష్యం కొనసాగుతోందని విమర్శించారు. మున్సిపల్ అధికారులు, అసోసియేషన్ నాయకులు కుమ్మక్కై బకాయిలపై చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని ఆరోపించారు.సామాన్య ప్రజల విషయంలో కఠిన చర్యలు తీసుకుంటూ నీరు, విద్యుత్ కనెక్షన్లు నిలిపివేస్తున్న అధికారులు, ఈ కాంప్లెక్స్‌ల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు.

పెండింగ్ ప్రాపర్టీ ట్యాక్స్‌పై ఎలాంటి రాయితీలు ఇవ్వకుండా వెంటనే వసూలు చేయాలని, అక్రమాలు, అవినీతి అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని కలెక్టర్‌ను కోరారు.వినతిపత్రం సమర్పణలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కె. బద్రినేత, నాయకులు లచ్చయ్య పాల్గొన్నారు.

# కమిషనరేట్‌లో సిపిఆర్ పై శిక్షణ

**మెడికవర్ ఆసుపత్రి ఉచిత వైద్య శిబిరం.**

**కరీంనగర్ బ్యూరో, మార్చి 30 (ప్రజాజ్యోతి )**

కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో సోమవారం కరీంనగర్ జిల్లా కమిషనరేట్‌లో సిపిఆర్ పై పోలీసులకు, రాపిడో నిర్వహకులకు శిక్షణ అందించారు. ఎవరైనా హార్ట్ ఎటాక్ గురైతే అత్యవసర పరిస్థితిలో సిపిఆర్ ఎలా చేయాలనే ఆందోళన ఉంటుందని, ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ఉండేందుకే ఈ సిపిఆర్ శిక్షణ ఇస్తున్నట్లు ఆస్పత్రి వైద్యులు వెల్లడించారు. సిపిఆర్ నేర్చుకోవడం వల్ల ఒక మనిషిని ప్రాణాపాయం నుంచి కాపాడవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ సిపిఆర్ గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సిపిఆర్ పై అవగాహన ఉంటే కార్డియాక్ అరెస్ట్ కు గురైన వ్యక్తిని ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రాణాపాయం నుండి కాపాడే అవకాశం ఉంటుందని అన్నారు. అదే విధంగా రోడ్డు ప్రమాదాలు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. అనంతరం పోలీసులు, వారి కుటుంబాలకు, రాపిడో నిర్వాహకులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 250 మందికి వైద్య పరీక్షలు చేశారు. మెడికవర్ ఆస్పత్రికి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ లోకేష్, నర్సింగ్ సూపరింటెండెంట్ లావణ్య, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, దాసరి చంద్రశేఖర్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.




# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

**జగిత్యాలప్రతినిధి, మార్చి 30(ప్రజాజ్యోతి):**




ప్రజల నుండి అందిన ప్రజావాణి విన్నపాలపై తక్షణమే విచారణ జరిపి, పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలతో కలిసి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఆశతో వస్తారని, వారి ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా సానుకూలంగా స్పందించాలన్నారు. ఈ రోజు ప్రజావాణికి మొత్తం 74 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, రాజ గౌడ్, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి ఆర్డీవోలు మరియు ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఉగాది మహానంది అవార్డు అందుకున్న కొత్తూరి స్వామి

**కొడిమ్యాల,మార్చి 30,(ప్రజాజ్యోతి):** వ ం ం డ ల కేంద్రానికి చెందిన సామాజిక సేవకుడు కొత్తూరి స్వామి “తెలుగు వెలుగు ఉగాది మహానంది జాతీయ పురస్కారాన్ని అందుకున్నాడు.గత 30 ఏళ్లుగా సామాజిక సేవా రంగంలో ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును అందజేశారు.కరీంనగర్ జిల్లా ఫిలిం భవన్‌లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో స్వామిని శాలువాతో సత్కరించి, అవార్డు ప్రశంసాపత్రాన్ని ప్రముఖుల చేతుల మీదుగా అందించారు.



## సమస్యలు పరిష్కరించాలని ఆశ వర్కర్ల ధర్నా. బైఠాయింపు



**కాల్వ శ్రీరాంపూర్ మార్చి 31 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని .రహదారిపై. ఆశ వర్కర్లు .తమ స మ స్య ల ను . పరిష్కరించాలని. సిఐటియు. ఆధ్వర్యంలో. సోమవారం రోజున .రోడ్డుపై సుమారు రెండు గంటల పాటు.ధర్నా రాస్తారోకో చేపట్టారు. దీంతో వాహనాల. రాకపోకలు.ఎక్కడి కక్కడ నిలిచిపోయాయి. సంఘటనను తెల్సుకున్న పోలీసులు .ధర్నా వద్దకు చేరుకొని.శాంతింప చేశారు. దీనితో.ధర్నా. విరమించారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు. శారద .సునీత.హారిక. భూలక్ష్మి. సరోజన .వాసవి. వరలక్ష్మి. స్వప్న .లత. కృష్ణవేణి. తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

### దళితులపై వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతల ఆగ్రహం

**జమ్మికుంట, మార్చి30 ( ప్రజాజ్యోతి ):**



జమ్మికుంట గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ నేతలు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. హుజురాబాద్ కాంగ్రెస్ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు, జిల్లా అధ్యక్షుడు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు ఈ నిరసన జరిగింది.పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ మాట్లాడుతూ, అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు దళితుల మనోభావాలను దెబ్బతీశాయని విమర్శించారు. సీనియర్ నేత కడియం శ్రీహరి పై అసభ్య ప్రవర్తన ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు.ఎమ్మెల్యేపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి, అసెంబ్లీ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ బిక్షేశ్వర ఆలయ పూజారి మృతి



**మంథని, మార్చి 30 (ప్రజాజ్యోతి):**

మంథని పట్టణంలో ప్రసిద్ధ శ్రీ బిగ్నేశ్వర స్వామి దేవాలయం పూజారి పల్లి సంజీవ్ మృతి చెందారు. గత నెల రోజుల క్రితం అనారోగ్యానికి గురి కావడంతో హైదరాబాదులోని హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించారు. గత మూడు దశాబ్దాలుగా పూజారి ఆలయంలో అందరితో కలుపుగోలుగా వ్యవహరిస్తూ స్వామివారి సేవలో నిమగ్నమయ్యారు. పల్లి సంజీవ్ మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. సంజీవ్ తండ్రి ప్రభాకర్ ఇంజనీర్ గా విధులు నిర్వహించారు. రిటైర్డ్ అయిన అనంతరం ఆధ్యాత్మిక చింతనలో నిమగ్నమయ్యారు. తండ్రి లాగానే సంజీవ్ అలాగే సోదరుడు పల్లి రాము మంథని లోని ప్రముఖ శ్రీ మహాగణపతి దేవాలయంలో అర్చకులుగా సేవలందిస్తున్నారు.

## ఎస్టీ, గిరిజన సంక్షేమ బాలుర హాస్టల్‌లో దారుణం విద్యార్థులనుచీపురు తో చితకబాదిన వైనం



**జగిత్యాల ప్రతినిధి,,మార్చి30,(ప్రజాజ్యోతి)**

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఉన్న ఎస్టీ, గిరిజన సంక్షేమ బాలుర హాస్టల్‌లో అమానుష ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చిన్నారుల పై హాస్టల్‌లో పని చేస్తున్న కామాటి శ్రీనివాస్ దారుణంగా ప్రవర్తించిన విషయం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. వారం రోజుల క్రితం జరిగిన ఈ ఘటనలో రాత్రి సమయంలో పడుకున్న విద్యార్థులను శ్రీనివాస్ చీపురుతో చితకబాదాడు. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. శ్రీనివాస్ గత నాలుగు నెలలుగా మద్యం మత్తులో విధులకు హాజరవుతూ, విద్యార్థులను తరచూ వేధింపులకు గురిచేస్తున్నాడని తెలుస్తోంది. తాళ్ల ధర్మారం నుంచి డిప్యూటేషన్‌పై వచ్చిన అతడు నిత్యం మద్యం మత్తులో డ్యూటీకి హాజరవుతున్నాడని విమర్శలు ఉన్నాయి. ఈ ఘటనపై హాస్టల్ వార్డెన్ మధుసూదన్ పలుమార్లు మందలించినప్పటికీ ఫలితం లేకపోయిందని సమాచారం. అధికారుల పర్యవేక్షణ లోపమే ఈ ఘటనకు కారణమని స్థానికులు విమర్శిస్తున్నారు. ఈ ఘటనపై స్పందించిన ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజ్‌కుమార్, పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.”

# పండిత్ దీన్ దయాళ్ ప్రశిక్షణ అభియాన్

**మేడిపెల్లి మార్చి 30 ప్రజా జ్యోతి**




భారతీయ జనతా పార్టీ మేడిపెల్లి, భీమారం మండల శాఖల ఆధ్వర్యంలో “పండిత్ దీన్ దయాళ్ ప్రశిక్షణ అభియాన్” కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు హాజరై కార్యకర్తలకు మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చెన్నమనేని వికాస్ మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ దేశ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్న ఏకైక పార్టీ అని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లడంలో శిక్షణ కార్యక్రమాల ప్రాముఖ్యత ఎంతో ఉందన్నారు. పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ చూపిన అంత్యోదయ సిద్ధాంతాన్ని ప్రతి కార్యకర్త అర్థం చేసుకుని ప్రజలకు చేరవేయాలని సూచించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం కార్యకర్తల బాధ్యత అని అన్నారు. శిక్షణ ద్వారా నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడంతో పాటు సమాజానికి సేవ చేయాలనే స్ఫూర్తి కలుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, మధుకర్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, మండల అధ్యక్షులు చిట్యాల సురేష్, శివకుమార్, నాయకులు ముంజ శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజారాంపల్లి వార సంతకు వేలం,

### 60 లక్షల 75 వేలకు దక్కించుకున్న సంఘ రాములు



**ఎండపల్లి, మార్చి 30,ప్రజా జ్యోతి**

మండలంలోని రాజా రాం పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ సంగ రమేష్ అధ్యక్షతన ,డివిజనల్ పంచాయతీ అధికారి విమల, ఎంపీడీవో కృపాకర్, సమక్షంలో, సోమవారం రోజున 2026 ఎ27 కు సంబంధించిన పశు వుల కూరగాయల వారసంత, వేలంపాట నిర్వహించడం జరిగింది, ముప్పై ఏడు మంది సభ్యులు, పాల్గొన్న వేలం పాటలో సంఘ రాములు తండ్రి రాయలింగు,60.75,000 అరవై లక్షల డెబ్బై ఐదు వేల రూపాయలకు దక్కించుకోవడం జరిగిందని గ్రామ పంచాయతీ కార్యదర్శి దాసరి మల్లేశం, ఒక ప్రకటన తెలిపారు,

## రాష్ట్ర స్థాయి తెలుగు వ్యాస రచన పోటీలో శ్రావ్య విజయం



**బుగ్గారం మార్చ్ 30(ప్రజాజ్యోతి ):**

రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి తెలుగు ప్రాచీన-- ఆధునిక కవులపై వ్యాస రచన పోటీలలో బుగ్గారం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని కెతి శ్రావ్య ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచింది.ఈ సందర్భంగా ఆదివారం హన్మకొండలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ కవి, సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్, రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ అధ్యక్షుడు చక్రవర్తుల శ్రీనివాస్ చేతుల మీదుగా శ్రావ్యకు నగదు బహుమతి, మెమెంటో, ప్రశంసాపత్రం అందజేశారు.రాష్ట్ర స్థాయిలో విజయం సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నాడి మోహనరెడ్డి, తెలుగు ఉపాధ్యాయులు రంగ శ్రీనివాస్, విజయలక్ష్మి ఆనందం వ్యక్తం చేస్తూ శ్రావ్యను అభినందించారు. ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## గిరిగుట్ట కనకదుర్గ ఆలయానికి దారి చూపాలని ప్రజావాణిలో వినతి



**రాయికల్ మార్చి 30 (ప్రజా జ్యోతి)**

రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలోని గిరిగుట్ట (గన్నెగుట్ట) పై ఉన్న కనకదుర్గమ్మ ఆలయానికి రహదారి సమస్య తీవ్రరూపం దాల్చింది. వందేళ్లుగా ఉన్న మార్గం ప్రకారం భక్తులు, రైతులు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ, ఇటీవల సిమెంట్ రహదారి నిర్మాణ పనులు వివాదంలో నిలిచిపోయాయి.

రాజ్యసభ సభ్యుడు దినకోండ దామోదరరావు నిధుల నుంచి రూ. 15 లక్షలు మంజూరు కాగా, పనులు ప్రారంభమైన సమయంలో కొంతమంది భూస్వాములు అభ్యంతరం వ్యక్తం చేస్తూ పనులను అడ్డుకున్నారు. రహదారి లేదని వాదిస్తూ, పనులు కొనసాగితే తీవ్ర చర్యలకు దిగుతామని హెచ్చరించడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

ఈ విషయంపై స్థానిక నాయకులు పలుమార్లు తహసీల్దార్ కార్యాలయానికి వినతిపత్రాలు సమర్పించినప్పటికీ అధికారులు స్పందించలేదని ఆరోపించారు. ఐమే భూ హద్దులు నిర్ధారించి రహదారి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మంజూరైన నిధులు వెనక్కి వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ మేరకు ప్రజావాణి కార్యక్రమంలో అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అనుమల్ల రమ, బుస గంగ మల్లయ్య, భూపల్లి పరమేశ్వర్, తొగిటి నవీన్ కుమార్,అనుమల్ల సత్యనారాయణ,మాదిరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ ప్రభుత్వ పాఠశాలలో వార్షికోత్సవం వేడుకలు



**మేడిపల్లి మార్చి30 (ప్రజా జ్యోతి)**

మండలంలోని కొండాపూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలో సోమవారం రోజు వార్షికోత్సవ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ లత, డీఈవో రాము, ఎంపీడీవో గంగాధర్, మండల విద్యాధికారి ఆకుల లక్ష్మీ నరసయ్య, మేడిపల్లి ఎస్ఐ మాడ శ్రీధర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సంజన శ్రీనివాస్, ఉప సర్పంచ్ అనుమల్ల లక్ష్మి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ లత, డిఇఓ రాము లు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నతమైన విలువలతో కూడిన విద్యాబోధన కొనసాగిస్తున్నారని తల్లిదండ్రులు గమనించి విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఫీజుల అధిక భారాన్ని తగ్గించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు హాజరయ్యారు.